
ప్రజాశక్తి

గురువారం 4 జులై 2024

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





నేడు జగన్ రాక

జైలులో 'పిన్నెల్లి'తో ములాఖత్

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు జిల్లాకు రానున్నారు. ఉదయం 9.40 గంటలకు తాడేపల్లి నుంచి బయలుదేరి ఉదయం 10.30 గంటలకు కనుపర్తిపాడులోని జెడ్‌పి హైస్కూల్ గ్రౌండ్‌కు చేరుకుంటారు.అక్కడ నుంచి జిల్లా జైలుకు వెళ్తారు. మాచర్ల మాజీ ఎంఎల్ఎ పిన్నెల్లి రామ కృష్ణారె డ్డితో ములాఖత్ అవుతారు. 12 గంటలకు తిరిగి కను పర్తిపాడు వచ్చి అక్కడ నుంచి హెలికాప్టర్‌లో తాడేపల్లి బయలుదేరి వెళ్తారు. జగన్ రాకు సందర్భంగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు పి. చంద్రశేఖర్‌రెడ్డి ఏర్పాట్లు పర్యవేక్షించారు. కనుపర్తిపాడు వెళ్లి హెలిప్యాడ్ పరిశీలించారు. తొలుత పోలీసు పెరేడ్‌గ్రౌండ్ హెలిప్యాడ్‌కు వస్తారని ప్రకటించారు. పోలీసులు అభ్యంతరం పెట్టడంతో మార్పు చేసుకున్నారు.



హెలిప్యాడ్ పరిశీలిస్తున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పి. చంద్రశేఖర్‌రెడ్డి

రూ.10 కోట్ల ఇసుక మాయం..!

- మర్రిపాడు డంప్ ఎత్తుకెళ్లారు
- టిడిపి నేతల చేతివాటం
- అధికారులకు ఏమీ కనిపించలేదట..
- 8 నుంచి ఇసుక ఉచిత పథకం

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 8 నుంచి ఇసుక ఉచితంగా ఇవ్వడానికి అను మతించింది. రాష్ట్ర మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధికారికంగా ప్రకటించారు. నేడో, రేపో జిఒ విడుదల కానుంది. దీనిని ముందే గ్రహించిన టిడిపి నేతలు ఇసుక డంపింగ్ యార్డ్ నుంచి మాయం చేశారు. ఆత్మకూరు నియోజకవర్గం మర్రిపాడులో ఉన్న ఇసుక డంప్‌ను రాత్రికి రాత్రే టిడిపి నేతల ప్రోత్సాహంతో మాయం చేశారు. సుమారు రూ.10 కోట్లు విలువైన ఇసుక తరలించినా రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడలేదు. తహశీల్దారు, ఆర్ఐలకు ఏమీ కనిపించలేదట..“ ఏమో సార్ నాకు కళ్లు కనిపించవ్ " అన్నచందంగా అధికారులు వ్యవహిస్తున్నారు. అధికారపార్టీ, అధికారులు తీరు చూసి అక్కడ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు..

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

వైసిపి ప్రభుత్వం గతంలో ఇసుక విషయంలో అనేక ఇబ్బందులకు గురిచేసింది. అప్పటి నాయకులు ఇసుకపై కోట్లు దోపిడి చేశారు. ఉచితంగా వచ్చే ఇసుకను అమ్మకానికి పెట్టి భవన నిర్మాణ దారులు, కార్మికుల కడుపుకొట్టారని టిడిపి నేతలు విమర్శలు గుప్పించారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటు కంపెనీలకు ఇసుక అమ్మకాలు కట్టబెట్టడంతో జిల్లాలో డంపింగ్ యార్డులు వచ్చాయి. జిల్లాలో మర్రిపాడు, మినగల్లు, పల్లిపాడు, వెంకటాచలం, కావలి ప్రాంతాల్లో డంపింగ్ యార్డ్‌లు ఏర్పాటు చేశారు. పెన్నా నది నుంచి ఇక్కడకు ఇసుక తరలించి, అక్కడ నుంచి కొనుగోలు చేసి వినియోగదారులకు అమ్మేవారు. ట్రాక్టర్ రూ 5 వేలు, టిప్పర్ రూ 18 వేల వరకు ధర పలికింది. జూన్ 4న ఫలితాల్లో టిడిపి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం మారడంతో ఇసుక ఉచితంగా వస్తుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సందెంట్లో సడేమియా అన్నట్లు టిడిపి నేతలు డంపింగ్ యార్డ్‌ల్లో ఉన్న ఇసుకను తరలిస్తున్నారు. తాజాగా మర్రిపాడు వద్ద 2 ఎకరాల్లో ఐదేళ్ల నుంచి ఇసుక యార్డ్ ఉంది.



మర్రిపాడు ఇసుక డంపింగ్ యార్డ్ నుంచి లారీల్లో తరలిస్తున్న దృశ్యం

ఇక్కడ 2 లక్షల క్యూబిక్ మీటర్లు ఇసుక డంప్ ఉన్నట్లు తెలిసింది. గత పది రోజుల నుంచి ఆత్మకూరుకు చెందిన టిడిపి నేతలు కొందరు 1 లక్ష క్యూబిక్ మీటర్లు ఇసుకను మాయం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఒక్కో క్యూబిక్ మీటర్ రూ వెయ్యి చొప్పున అమ్మకానికి పెట్టినట్లు తెలిసింది. బుచ్చిరెడ్డిపాళెం సూరాయపాళెంకు చెందిన ఇసుక మాఫియా నేతకు అప్పనంగా అప్పగించినట్లు సమాచారం. ఒక్కోలారీలో సుమారు 25 నుంచి 30 టన్నుల వరకు ఇసుక తలిరిపోయినట్లు తెలిసింది. చెన్నెయ్, బెంగళూరులో నెల్లూరు పెన్నా ఇసుకకు మంచి గిరాకీ ఉంది. గతంలో ఒక లారీ రూ 50 వేలు ఉండగా, ప్రస్తుతం రూ 75 వేలు పలుకుతుందని సమాచారం. ఇప్పటి వరకు రూ .10 కోట్లు విలువైన ఇసుక తరలిపోయినట్లు స్థానికులు తెలిపారు. నూతన ప్రభుత్వం కొత్త ఇసుక విధానం తీసుకొస్తుంది. ఈనెల 8 నుంచి రాష్ట్ర వ్యాపితంగా ఇసుకను ఉచితంగా ఇవ్వనున్నట్లు మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర బుధవారం అధికారిక ప్రకటన చేశారు. దీనికి సంబంధించిన జిఒ ఒకటి, రెండు రోజుల్లో రానుంది. బాడుగ, విధివిధానాలు రావాల్సి ఉంది. ప్రస్తుతం డంపింగ్ యార్డుల్లో ఉన్న ఇసుక ఉచితం ప్రజలకు అందివాల్సి ఉంది. దీనిని ముందే గ్రహించిన అదికార టిడిపి నేతలు ఇసుక రాత్రికి రాత్రే తరలిస్తున్నారు. ఈ వ్యవహారం పది రోజుల నుంచి నడుస్తున్నా అధికారులకు కనిపించ లేదు. కనిపించినా ఏమీ తెలియనట్లు వ్యవహరిస్తున్నారు. తహశీల్దారు సీతారత్నం, ఆర్ఐ సురేంద్ర అధికారపార్టీ నేతల ఒత్తిడితో మౌనంగా ఉండిపోయినట్లు సమాచారం. కొత్త ప్రభుత్వంలో మార్పు కోరుకుంటున్న ప్రజలకు ఇలాంటి చర్యలు హేయం కలిగిస్తున్నాయి....

ఏమో సార్ మాకు తెలియదు..!

"ఏమో సార్ మాకు తెలియదు...ఇసుక తీసుకెళుతున్నారా... ఎవరో తీసుకెళుతున్నారంటూ మాకైతే తెలియదు.. కొందరు అధికారులు వెళ్తే మా తహశీల్దారులు అక్కడేమి పని వచ్చేండి అని చెప్పిందంట మా వాళ్లు వచ్చేశారు . మేం ఏమి చేయగలం... అధికారపార్టీ నేతలు దగ్గరుండి చేయిస్తున్నారు. అధికారులం మా వల్ల ఏం కాదు " అంటూ ఒక అధికారి "ప్రజాశక్తి"తో వాపోయారు.

సీజనల్ వ్యాధుల నివారణకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు

వర్షాకాలం ఆరంభమైన నేపథ్యంలో జిల్లాలో మలేరియా, డెంగ్యూతోపాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సబ్ యూనిట్ అధికారులను, ల్యాబ్ టెక్నీషియన్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం. పెంచలయ్య కోరారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాల యంలో డిఎంహెచ్ఒ డాక్టరు ఎం. పెంచలయ్య అధ్యక్షతన జిల్లాలోని సబ్‌యూనిట్ అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్ల సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేదుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పకడ్బంధీగా ప్రణాళికలు రూపొందించి ఎటువంటి మరణాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డిఎల్‌ఎటిఒ డాక్టరు ఎస్‌కె ఖాజావలి మాట్లాడుతూ వ్యాధి నిర్ధారణ పరీక్షలల్లో ఖచ్చితత్వం ఉండాలని, ఎటువంటి పరిస్థితుల్లో సిబ్బంది అలసత్వం వహించరాదన్నారు. టిబి నివారణలో నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని, లక్ష్యాలను చేరుకోని సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా మలేరియా నివారణాధికారి ఈ హుస్సేనమ్మ మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణకు సంబంధించిన రక్తనమూనాలు, సంబందిత రికార్డుల నిర్వహణలో సిబ్బంది అలక్ష్యంగా ఉండరాదన్నారు. డాక్టరు భాస్కర్, బి.శ్రీనివాసులు, డాక్టరు ప్రమోదు, వి.నాగార్జునరావు, సబ్‌యూనిట్ అధికారులు, ల్యాబ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యులు

భూగర్భ జలాలు పెంపుపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ సీజన్‌కు ముందు జలజీవన్ మిషన్ పథకంలో చేపట్టిన పనుల పరిశీలన నిమిత్తం జిల్లాలో నేడు పర్యటించనున్నట్లు జలశక్తి అభియాన్ జాయింట్ సెక్రటరీ సచిద్ర కుమార్ పట్నాయక్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్‌లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో జాయింట్ సెక్రటరీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో జల శక్తి అభియాన్ పథకం కింద చేపట్టిన వాటర్ షెడ్లు, చెరువులు, కుంటలు, అభివద్ధి పనులను పరిశీలిస్తామన్నారు. జిల్లాలో జల శక్తి అభియాన్ కింద తరువాత భూగర్భ జలాలు పెరిగాయా లేదా అనే విషయాన్ని స్వయంగా పరిశీలిస్తామన్నారు. భూగర్భ జలాలను పెంచడానికి అవసరమైన సూచనలు చేస్తామన్నారు. కలిగిరి మండలం సిద్దన కొండూరు ,నాగ సముద్రం, కలిగిరి ప్రాంతాల్లో పర్యటిస్తామన్నారు. మధ్యాహ్నం వింజమురు మండలంలోని వింజమురు, చాకలి కొండ, ప్రాంతాల్లో , వరికుంటపాడు మండలంలోని తూర్పు చెన్నంపల్లి, రామాపురం గ్రామాల్లో పర్యటించి పనులు పరిశీలిస్తామని చెప్పారు. జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సుబ్బారెడ్డి,జిల్లా భూగర్భ జల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శోభన్ బాబు,డ్వామా అధికారులు ఉన్నారు.



మాట్లాడుతున్న అధికారులు

చోరీ కేసులో నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు :కావలి రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ నెల 1న ప్రయివేట్ ట్రావెల్ బస్సులో చోరీ జరిగింది. ఆ ఘటనలో రూ.80 లక్షల నగదును అపహరించారు. ఈ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు అడిషినల్ ఎస్‌పి సిహెచ్ సౌజన్య. బుధవారం నగరంలోని ఉమేష్ చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. చెన్నయ్ ప్రాంతంలోని ఓ ప్రయివేట్ నిర్మాణ కంపెనీలో స్టోర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న చెన్నకేశవరెడ్డి, అదే కంపెనీలో పనిచేస్తున్న అకౌంట్ అసిస్టెంట్ హరినాథ్‌రెడ్డి ఇద్దరు కలిసి రూ.80 లక్షల నగదు రెండు బ్యాగుల్లో పెట్టుకోని ప్రయాణిస్తున్నారన్నారు. అదే బస్సులో ప్రయాణిస్తున్న ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నగదు ఉన్న బ్యాగులను తీసుకుని పారిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ ఆదేశాల మేరకు కావలి రూరల్ డిఎస్‌పి,క్రైం డిఎస్‌పిల పర్యవేక్షణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి దర్యాప్తు చేశారన్నారు. తమ పరిశీలనలో ఇద్దరు వ్యక్తులు బస్సు నుంచి బ్యాగుతో దిగి ఎరుపు రంగు కారులో పారిపోయినట్లు గుర్తించా మన్నారు. కారు నెంబరు, వారు ప్రయాణించిన మార్గం అన్ని పరిగణలోకి తీసుకొని విచారించగా నగదు బ్యాగు తీసుకొని పారిపోయింది రమేష్, వినోద్‌లని, చోరీకి పాల్పడిన ఇద్దరు, నగదు పోయినట్లు ఫిర్యాదు చేసిన వారు ఇద్దరు స్నేహితులని పోలీసుల విచారణలో తేలిందన్నారు. పక్కా వ్యూహం ప్రకారం నలుగురు వ్యక్తులు కలిసి ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసు విచారణలో తేటతెల్లమైందన్నారు. దీంతో వినోద్, రమేష్ ఒకరు బెంగుళూరు, మరొకరు మదనపల్లిలో ఉంటారని, వీరు ఇద్దరు హరినాథ్‌రెడ్డికి స్నేహితులు కావడం విశేషమన్నారు.



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న అదనపు ఎస్‌పి సౌజన్య

ఎంపిడిఒ శేషుబాబు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

మండల ఎంపిడిఒగా శేషు బాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన లింగసముద్రం ఎంపిడిఒగా పనిచేస్తూ ఇప్పుడు ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా శేషుబాబు విలేకర్లతో మాట్లాడుతూ పింఛన్ల పంపిణీలో డివిజన్‌లో వలేటివారిపాలెం మండలం, ముందంజలో ఉందని ఆయన తెలిపారు.



శేషుబాబు, ఎంపిడిఒ

ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు కోవూరు రోడ్డులో ఉన్న స్వర్ణ స్వయంకషి మానసిక వికలాంగుల పాఠశాలలో ఎల్ఐసి ఏజెంట్, శ్వేత ఫోటో స్టూడియో యజమాని గోనుగుంట వేణు, శ్రీ లక్ష్మి ల పెళ్లిరోజు సందర్భంగా బుధవారం మానసిక దివ్యాంగులకు ఆహారం పంపిణీ చేశారు. ఆలిండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ మానసిక దివ్యాంగుల మధ్య పెళ్లిరోజు జరుపుకోవడం సంతోషకరమన్నారు. వేణు దంపతులు, వారి కుటుంబ సభ్యులు, గోనుగుంట చంద్ర, మున్నలూరు సుబ్బారావు పాల్గొన్నారు.





ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరుకు చెందిన చిన్నారి షేక్ ఆర్మాన్ కొద్దిరోజులుగా లివర్ ప్రాబ్లం తో విజయవాడలోని చిన్న పిల్లల రైన్బో హాస్పిటల్ చికిత్స పొందుతున్నాడు. చిన్నారి తల్లిదండ్రులైన షేక్ ఆరిఫ్ షేక్ ఆఫ్రిన్లు ఆర్థిక ఇబ్బందులతో ఉండగా వైద్య సహాయానికి అయ్యే ఖర్చు నిమిత్తం, స్థానిక వ్యాపారి, మానవతావాది సురేష్ రెడ్డి వారికి రూ 25,000 అందజేశారు. తదుపరి ఖర్చుల కోసం ఆయన స్ఫూర్తితో, సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ సహాయ సిబ్బంది, మిత్రబందం , యాజమాన్యం కలిసి రూ. 50 వేల నగదు అందజేశారు. ఇప్పుడు ఆర్మాన్ కోలుకొని తిరిగి రాగా, తల్లిదండ్రులు మాట్లాడుతూ దాతలు చేసిన సహాయాన్ని ఎప్పటికీ మరువబోమని జీవితాంతం వాళ్లకి రుణపడి ఉంటామని తెలిపారు. కందుకూరు సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో సిబ్బంది, మిత్రబందం పాల్గొన్నారు.

5న క్రీడా పోటీల జట్ల ఎంపిక

ప్రజాశక్తి ఉలవపాడు : ఈనెల 5న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరేడులో జంప్ రోప్ ఉమ్మడి ప్రకాశం జిల్లా జట్టు సెలక్షన్ పోటీలు జరుగుతున్నట్లు జంప్ రోప్ సెక్రటరీ కే గోపీనాథ్ తెలిపారు. ఈ పోటీల్లో 12 నుండి 14 సంవత్సరాలు బాల బాలికలకు జరుగును. ఇందులో పాల్గొను విద్యార్థులకు సెప్టెంబర్ 30వ తేదీకు 14 సంవ త్సరాలు లోపు ఉండవలెను ఆయన తెలిపారు. 5వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు కరేడు జిల్లా పరిషత్ పాఠశాలలో పి.డి ఓగుపోయిన శ్రీనివాసులును సంప్రదించాలన్నారు. వివరాలకు :9704330345 సంప్రదించాలని సూచించారు.

నెల్లూరును మరిచిపోలేను..!

ప్రజల కోసం పనిచేయడం ఉద్యోగి విధి - కలెక్టర్ హరినారాయణ్‌కు ఘన వీడ్కోలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నెల్లూరును మరువలేనని, తాను పనిచేసిన పద్దెదు నెలల్లో ఎన్నో గర్తున్నాయని, జిల్లా ఎన్నికల అధికారికగా విధులు నిర్వహించడం ఏ కలెక్టర్‌కైనా గొప్ప గౌరవమని, ఆ కల నెరవేరిందని కలెక్టర్ ఎం హరినారాయణన్ అన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో బదిలీ అయిన ఆయనకు జిల్లా అధికారులు సాదరంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లా కలెక్టరుగా 2023 ఏప్రిల్‌లో విధుల్లో చేరానన్నారు. 15నెలల కాలం జిల్లాలో పనిచేయడం చాలా సంతప్తినిచ్చిందన్నారు. తాను 2011లో ఐఎఎస్‌గా ఎంపిక కాగా, ట్రైనీ కలెక్టర్, సబ్ కలెక్టర్, ఐటిడిఎ పివో, గ్రేటర్ విశాఖ కమిషనర్, చిత్తూరు కలెక్టర్‌గా వివిధ హోదాల్లో పనిచేశానన్నారు. అయితే తనకు జిల్లా ఎన్నికల అధికారిగా పనిచేయాలనే కోరిక నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా పనిచేయడంతో నెరవేరిందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలను జిల్లా యంత్రాంగం సహకారంతో పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించడం చాలా సంతప్తినిచ్చిందన్నారు. ప్రజల జీవితంలో ఒక్కశాతం మార్పు తీసుకొచ్చినా ప్రభుత్వ ఉద్యోగిగా మనకు గర్వకారణమన్నారు. ప్రజలతో ఎక్కువగా సత్సంబంధాలు ఉంటాయనే ఉద్దేశ్యంతో తాను క్యాంపు ఆఫీసులో కాకుండా కార్యాలయంలోనే విధులు నిర్వహించానన్నారు. దీంతో ప్రజలకు దగ్గరగా ఉండే అవకాశం కలుగుతుందన్నారు. కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. మన వల్ల ఒకరికి మంచి జరిగితే అది మనసుకు చాలా సంతప్తిగా ఉంటుందన్నారు. వత్తిపరంగా ఎవరైనా తన వల్ల ఇబ్బందిపడితే అన్యధా భావించవద్దన్నారు. జిల్లా అభివద్ధిలో తనకు జిల్లా యంత్రాంగం మొత్తం సహకరించిందన్నారు. ప్రతిఒక్కరికి ఈ సందర్భంగా కలెక్టర్ హదయపూర్వక కతజ్ఞతలు తెలిపారు. జిల్లా యంత్రాంగం పనితీరు గురించి ఎంత చెప్పినా తక్కువనేనన్నారు. ప్రతిఒక్కరూ తనకు ఎంతో సహకరించారన్నారు. ప్రధానంగా ఎన్నికల సమయంలో అధికారులందరూ ఎంతో శ్రమించి విజయవంతంగా ఎన్నికల ప్రక్రియ పూర్తిచేసేందుకు భాగస్వామ్యులయ్యారన్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లా అభివద్ధికి, ప్రజల సంక్షేమానికి అధికారులందరూ పనిచేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ సభలో కమిషనర్ వికాస్ మర్మత్, జెసి సేతు మాధవన్, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, డిఆర్ఒ లవన్న, మాట్లాడారు. డిఆర్‌డిఎ పీడీ సాంబశివారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, ఎపిఎంఐపి పీడీ శ్రీనివాసులు, డిపిఒ సుస్మిత, డిటిసి చందర్, ఇరిగేషన్ ఎస్ఈ కష్ణమోహన్, సమగ్రశిక్ష ఏపీసీ ఉషారాణి, ఐసిడిఎస్ పిడి హేనాసుజన్ తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ హరినారాయణ్ అధికారుల ఒత్తిడి మేరకు వీడ్కోలు సభకు అంగీకరించినా ఒక్క పూల బుకే, షాలువాల అనుమతించలేదు. ఆయన సిమ్లిసిటి చూసి అధికారులు ఆశ్చర్యపోయారు.



వీడ్కోలు పలికిన అధికారులతో హరినారాయణన్ మటామంతి

చిత్రపటాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి ఉలవపాడు : ఉలవపాడులో బుధవారం వివిధ ప్రభుత్వ కార్యాలయంలో సిఎం నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చిత్రపటాలను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ విజయమ్మ ఆవిష్కరించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ చంద్రారెడ్డి, ఎం.ఆర్‌సి కార్యాలయంలో విద్యాశాఖ అధికారి రమణయ్య, ఎస్. హెచ్.ఒ కార్యాల యంలో ఎస్ఐ బాజిరెడ్డి 1 సచివాలయం బి. విజయమ్మ ,2 సచివాలయంలో అజయ్ బాబు 3వ సచివాలయంలో శ్రీకాంత్ కార్యదర్శులకు చిత్రపటాలను పంపిణీ చేశారు. జనసేన మండల అధ్యక్షుడు వక్కల గడ్డ మణికంఠ పవన్ కుమార్ (అయ్యప్ప) ,మైనార్టీ నాయకులు షేక్ మా భాష, ఎండి అబ్దుల్ కరీం, ఆర్యవైశ్య నాయకులు పొన్నూరు వీరాంజనేయులు, గుప్త, బాప నపల్లి సుబ్రహ్మణ్యం, డాక్టర్ పవన్ కుమార్, సి.హెచ్ ప్రసాద్, ఎల్ నాగేశ్వరరావు ఉన్నారు.



చిత్రపటాలు బహూకరిస్తున్న దృశ్యం

నెల్లూరు : జిల్లా ఫారెస్ట్ కార్యాలయం అధికారులకు జనసేన పార్టీ నాయకులు బుదవారం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ,డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచన ప్రకారం అన్ని ప్రభుత్వ కార్యాలయార లో డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని కూడా ఉంచాలని గుర్తు చేస్తూ ఫారెస్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్ అనుమతితో ఫారెస్ట్ ఆఫీసులో చిత్రపటాలని ఉంచారు. ఫారెస్ట్ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ రేంజ్ లో ఏదైనా అవినీతి జరిగితే దష్టికి తీసుకురావాలని జనసేన నాయకులను కోరారు. జనసైనికుల కోరిక మన్నించి పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని కార్యాల యంలో ఉంచుకున్న అధికారులకు జనసేన నాయకులు కతజ్ఞతలు తెలిపారు. జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తో పాటు నగర కార్యదర్శి మహేష్ శర్మ, వినయ్, మనోజ్, సూర్య, దుర్గ,సురేష్ ప్రశాంత్ గౌడ్ హేమచంద్ర యాదవ్ మౌనిష్, ఇషాక్, బన్నీ,చిన్నరాజా, శీను వినయ్ పాల్గొన్నారు.



అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలి

ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి

ప్రజాశక్తి-నెల్లూరు

గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల సంక్షేమం కోసం చేసిన పోరాటాలను అణిచివేతలో భాగంగా ఏపిజిఈఏ రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్ సూర్యనారాయణ పై బనాయించిన అక్రమ కేసులను ఈ ప్రభుత్వం ఉపసంహరించాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేశాయి. బుధవారం నగరంలోని ఏపిజిఈఏ జిల్లా కార్యాలయంలో ఉద్యోగ సంఘ ప్రతినిధుల సమావేశం నిర్వహించాయి. ఈ సందర్భంగా పలు ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఏపిజిఈఏ రాష్ట్ర అధ్యక్షులు కె ఆర్ సూర్యనారాయణ పై గతంలో నమోదైన కేసులు న్యాయపూరితమైనవి కావని, వారు చేసిన పోరాటాలు వారి వ్యక్తిగతం కాదని అవి వారు ఉద్యోగుల సంక్షేమం కోసం చేసినవని అలాగే వారు నాడు అవలం భించిన పోరాట విధానాలన్నీ పూర్తిగా రాజ్యాంగబద్ధమైన పోరాట విధానాలని, కనుక వారిపై మోపబడ్డ అభియోగాలు మరియు కేసులు ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఏకగ్రీవ విజ్ఞప్తిగా ప్రభుత్వం పరిగణించాలని వారు కోరుతున్నారు. ఈ మేరకు నూతన కలెక్టర్ గా బాధ్యతులు స్వీకరించ నున్న ఒ ఆనందను కలిసి వినతిపత్రం అందజే యనున్నట్లు తెలిపారు. ఏపిజిఈఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్సులు సుధాకరరెడ్డి, రాంప్రసాద్, వాణిజ్య శాఖ పన్నుల శాఖ జిల్లా కార్యదర్శి సుజాతా బాయి, పశు సంవర్ధక శాఖ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు మల్లికార్జున, నగర అధ్యక్ష కార్యదర్సులు కిరణ్, ఫణి, పలు శాఖల ప్రతినిధులు దినేష్, కిరణ్ పాల్గొన్నారు



నినదిసుత్న ఉద్యోగ సంఘాల నాయకులు

దేశ ఆర్థికాభివృద్ధిలో ఎల్‌ఐసి కీలక పాత్ర

ఎఐఐఈఎ వారోత్సవాలు

ప్రజాశక్తి-కందుకూరు

దేశ ఆర్థిక అభివద్ధిలో జీవితా బీమా (ఎల్ఐసి) పాత్ర ఎంతో ఉందని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐఐఈఎ) నాయకులు పేర్కొన్నారు. ఎఐఐఈఎ 74వ వారోత్సవాల సందర్భంగా కందుకూరు జీవిత బీమా కార్యాల యంలో పలు కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. తొలుత జెండా అవిష్కరణతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి ఉద్యోగస్తులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఎల్ఐసి కార్యాలయంలో ప్రభుత్వ వైద్యుల ఆధ్వర్యంలో ఆయుర్వేదిక్, హోమియో, యునాని ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో 200 మంది వైద్యసేవలు పొందారు. వారందరికీ వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్యులు డాక్టర్ ఆర్ టి ఎస్ లక్ష్మి కుమారి, కె.వి పద్మజాకుమారి, పి రత్నావళి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు. సాయంత్రం వివిధ పాఠశాలలకు చెందిన 100 మంది విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను సీనియర్ బ్రాంచి మేనేజర్ ఐ.వి.ఎ కాంతారావు ప్రారం భించారు. యూనియన్ సభ్యులు మాట్లాడుతూ భారత దేశంలోని ప్రజలందరికీ జీవిత బీమా కల్పించడమే లక్ష్యంగా ఎల్‌ఐసి పనిచేస్తుందని చెప్పారు. ప్రజలు చేసిన పొదుపు ప్రజలకే ఉపయోగిస్తుందని తెలిపారు. యూనియన్ ప్రెసిడెంట్ షేక్ షబ్బీర్ ,కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి , సభ్యులు డివి రమణ, లక్ష్మీ నారాయణ, ఈశ్వర్ ,సిబ్బంది, క్లాస్ 1 అధికారులు, డెవలప్ మెంట్ అధికారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.



ఎఐఐఈఎ వారోత్సవాల్లో పాల్గొన్న ఎల్‌ఐసి ఉద్యోగులు, నాయకులు



తెలుగు తమ్ముళ్ల వాగ్వివాద దృశ్యం

తెలుగు తమ్ముళ్ల మధ్య వార్..

ప్రజాశక్తి- తోటపల్లిగూడూరు

ఇళ్ల పట్టాలు, పంచాయతీ నిధుల గోల్మాల్ తదితర అంశాలపై తెలుగు తమ్ముళ్ళ మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకొంది. దీంతో గ్రామ సభ రాసాభాసగా మా రింది. మండలంలోని పాపిరెడ్డిపాలెంలో అధికారులు బుధవారం గ్రామస భ నిర్వహించారు. పాత టిడిపి పార్టీ నాయకులు మేనాటి శీన య్య, మేనాటి రామయ్య వర్గానికి, ఇటీవల టిడిపిలో చేరిన సర్పంచ్ కదురు వెంక ట సు బ్బయ్య వర్గానికి మధ్య పంచాయతీ నిధులు, ఇళ్ల ప్లాట్ల విషయంలో వాగ్వాదం నెలకొంది. చెరువు వేలం పాటలు, డబ్బులు, ఏకగ్రీవం కింద ప్రభుత్వం పంచాయతీకి పంపిణీ చేసిన నిధులు ఏమయ్యాయో లెక్కలు చెప్పాలంటూ మేనాటి శీనయ్య వర్గం సర్పంచ్ వెంకట సుబ్బయ్యను నిలదీశారు. దీంతో టిడిపికి చెందిన ఇరువర్గాల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం నడిచింది. టిడిపి ఇరువర్గాల మధ్య నెలకొన్న వివాదం కాస్త ఘర్షణకు దారితీసే పరిస్థితి ఏర్పడ డంతో అటు గ్రామస్తులు, ఇటు అధి కారులు ఆందోళన వ్యక్తం చేశారు.

డయేరియా నివారణపై అప్రమత్తంగా ఉండాలి



చేతులు శుభ్రంచేసుకొనే విధానాన్ని తెలియజేస్తున్న సిడిపిఒ, అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సిడిపిఒ సునీలత సూచనల మేరకు డయేరియా, అనీమియా తదితర వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అశ్రద్ధ వహించ రాదని ఆత్మకూరు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కేశవనారాయణమ్మ సూచించారు. ఆత్మకూరు మండలం పమిడిపాడు అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో డయేరియా ప్రబలే అవకాశం ఉందన్నారు. అందువల్ల మహిళలు అశ్రద్ధ చేయకుండా కాచి చల్లార్చిన నీటిని తాగాలని చేతులు శుభ్రంగా కడుక్కున్న తర్వాతే భోజనాలు చేయాలని మలవిసర్జన తరువాత కూడా చేతి శుభ్రత పాటించాలని సూచించారు.

పమిడిపాడు అంగన్‌వాడీ కేంద్రంలో గిరిజన పాప పొంతగిరి పల్లవి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పమిడిపాడు, నబ్బినగరం అంగన్‌వాడీ టీచర్లు శ్రీదేవి, రత్నమ్మ, ఆరోగ్యశాఖ సూపర్‌వైజర్లు, ఎఎన్‌ఎంలు, ఆశాలు, ఆయాలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులు

ప్రజాశక్తి-ఉదయగిరి : పండ్ల తోటల పెంపకానికి ఆసక్తి కలిగిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఎపిఒ బి.శ్రీనివాసరావు కోరారు. బుధవారం స్థానిక మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలంలో 200 ఎకరాల్లో పండ్ల తోటలు పెంపకం చేపట్టడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇప్పటికే 60మంది రైతులు వారికి సంబంధించిన పంటలను నమోదు చేసుకున్నారన్నారు. ముఖ్యంగా ఏడాది మల్టీ పర్పస్ ఒకే రైతు తన పొలంలో నాలుగు రకాల పంట తోటలను 100 మొక్కలు చొప్పున వేసుకునేందుకు వెసులుబాటు ఉందన్నారు. బత్తాయి, జామ, మామిడి, మునగ పంటలు ఈ పథకం కింద రైతులు వేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకునేందుకు కండల రైతులు తప్పనిసరిగా రైతులు 1-బి, అడంగల్, పట్టా పాస్ బుక్, జాబ్ కార్డ్, ఆధార్ కార్డ్‌తో తమ కార్యాలయంలోకి వచ్చి సంప్రదించాలని కోరారు. ముఖ్యంగా నీటి వసతి తప్పనిసరిగా ఉండాలన్నారు.

సర్జరీ లబ్ధిదారుడికి పెన్షన్ అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి : బ్రెయిన్ సర్జరీ చేసుకొని చికిత్స పొందుతున్న నరసాపురం రవణమ్మకు సచివాలయ సర్వేయర్ కల్లూరి వెంకటసుబ్బారెడ్డి పెన్షన్ అందజేశారు. బుధవారం నెల్లూరు నారాయణ హాస్పిటల్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న నరసాపురం రమణమ్మ జి.చెరువు పల్లి సచివాలయం సర్వేయర్ కల్లూరి వెంకటసుబ్బా రెడ్డి తన సొంత ఖర్చులతో నెల్లూరుకు వెళ్లి హాస్పిటల్ ఐసియులో ఉన్న ఆమెకు ప్రభుత్వ అందజేస్తున్న రూ.7వేల పెన్షన్ అందజేశారు. దానితో కుటుంబ సభ్యులు హాస్పిటల్‌కు వచ్చి ప్రభుత్వం అందజేసిన పెన్షన్‌ను అందజేయడంపై సంతోషంగా ఉందని కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామాభివృద్ధికి కృషి చేద్దాం..

ప్రజాశక్తి-అనంతసాగరం : రాజకీయాలను పక్కనపెట్టి గ్రామాభివృద్ధికి కృషి చేద్దామని సోమేశ్వర ఆలయం వంశపార ధర్మకర్త ఉప్పల సోమ సుందర మూర్తి, సోమశిల మాజీ సర్పంచ్ ఉప్పల విజయకుమార్, కుమారుడు ఉప్పల సుమంత్ పేర్కొన్నారు. మండలంలోని సోమశిల గ్రామంలోని ఉప్పల నివాసంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల బ్రదర్స్, ఉప్పల సుమంత్ మాట్లాడుతూ తమ కుమారులు, కుమారైలు విదేశాల్లో ఉద్యోగరీత్యా ఉండడం ద్వారా పది సంవత్సరాల నుండి సోమశిల గ్రామ ప్రజలకు దూరమయ్యామని అందరినీ పలకరించేందుకు ఈ ఆత్మీయ సమావేశం నిర్వహించామన్నారు. గ్రామంలో దోమల బెడద ఎక్కువగా ఉన్నదని ప్రత్యేకంగా సుమంత్ సొంతనిధులతో దోమల నివారణకు ఫాగింగ్ యంత్రాన్ని అందజేస్తున్నామన్నారు. అనంతరం ఉప్పల బ్రదర్స్, ఉప్పల సుమంత్ ఘనంగా సన్మానించారు. అనంతరం అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎం.సుబ్బరాజు, పార్థసారథి నాయుడు, జంజం నారాయణ, సుంకర వెంకటసుబ్బయ్య, కొండ్రెడ్డి రామిరెడ్డి, శానంబోయిన పెంచలయ్య, అబ్దుల్ రహమాన్, నరేష్ యాదవ్, కత్తి అనిల్, చాట్ల పెంచలయ్య, గుడిపాటి రవి, సోమశిల వైసిపి నాయకులు గుండుబోయిన ఈశ్వరయ్య, గుండుబోయిన వెంకటరమణ, ముక్కు మస్తాన్ గౌడ, గుండుబోయిన కిష్టయ్య, సుంకర వెంకట్రయ్య, వైసిపి ఖుదరం, రామాలయం అర్చకులు శశి కాంధర్ శర్మ, గ్రామస్తులు సుంకర వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేయాలని ఎంఎల్‌ఎకు వినతి

ప్రజాశక్తి-సీతారామపురం : నెమళ్లదిన్నె పంచాయతీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉదయగిరి ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్‌ను నెమళ్లదిన్నె సర్పంచ్ తోకల రామచంద్ర కోరారు. మంగళవారం రాత్రి వింజమూరులోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్‌ను కలిసి నెమళ్ల దిన్నె పంచాయతీలోని పలు సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రాన్ని అందించారు. ప్రధానంగా నెమళ్లదిన్నె గ్రామస్తులకు చెందిన ఆరోగ్యశ్రీ కార్డులలో నెమలిదిన్నె గ్రామం పేరుమార్పు జరగడంతో అత్యవసర సేవల సమయంలో గ్రామస్తులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. అదేవిధంగా గ్రామాలలో విద్యుత్ తీగలు ఎక్కడపడితే అక్కడ ఉంటూ సరైన విద్యుత్ సౌకర్యం లేదని పలు సమస్యలను ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకు వెళ్లడంతో అతి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ వెల్లడించారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో యువతకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లు నిర్ణయించారని వారి ఆదేశాల ప్రకారం నియోజక వర్గంలోని తెలుగు యువతకు అన్నిరంగాలలో ప్రాధాన్యతను కల్పిస్తూ వారిని దృష్టిలో ఉంచుకుంటామని ఆయన తెలిపారన్నారు. గ్రామాలలో రాజకీయ వ్యక్తిగత కక్షలకు పోకుండా గ్రామ అభివృద్ధిపై శ్రద్ధ చూపాలని ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ తెలిపారన్నారు.

చలివేంద్రంలో వివాహం

ప్రజాశక్తి-కావలి : కావలి ట్రంక్ రోడ్డులో ఒంగోలు బస్టాండ్, వద్ద పాదర్తి నాగరాజు షాపు దగ్గర 'వామ్' మహిళా విభాగం చలివేంద్ర కేంద్రంలో "చెక్కా వెంకటేశ్వర్లు - లక్ష్మమ్మ వివాహ కార్యక్రమాన్ని వారి కూతురు- అల్లుడు ఇమ్మడశెట్టి శ్రీదేవి శ్రీనివాసరావు, మనములు మనమరాలు తాళ్లూరు సౌమ్యసాయి తేజ లోకేష్ వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పూల మాలలు వేసి దుస్సాలువాలతో సత్కరించారు. తదనంతరం ఎప్పటిలా జరిగే విధంగా చల్లని నీరు మజ్జిగ సాంబార్ రైస్, కేక్ పంచి పెట్టారు. కార్యక్రమంలో ఇమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు, కళ్యాణి, కోటేశ్వరరావు, లక్ష్మి, చెక్కా శ్రీనివాసులు, సుజాత, చెక్క సుబ్బారావు, తాత విజయలక్ష్మి, వెంకట నరసింహారావు, చెక్క రమేష్, పద్మజ, కొత్తూరు పద్మ, దుగ్గిశెట్టి హేమలత, అనుమల శెట్టికామాక్షి, కమల మనోహరి, దుర్గా, శభరిశ్, పార్వతి, కుమారినివాస, సుధారాణి, దీప్తి, కామాక్షి, గిరిజ ఓరుగంటి వెంకటేశ్వరరావు, గాదంశెట్టి స్వాములు, చెన్న కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి, జనసేన విజయోత్సవ సంబరాలు

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని సోమశిల ప్రాజెక్టు కాలనీలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఆత్మకూరు నియోజకవర్గం ఎంఎల్‌ఎ, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. అనంతరం సోమశిల ప్రాజెక్టు నాయకులు నారాయణ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గువ్వల పెంచలయ్య, ముక్కు పుల్లయ్య, పార్థసారథి నాయుడు, అబ్దుల్ రహమాన్, నరేష్ యాదవ్, చాట్ల పెంచలయ్య, కత్తి అనిల్, శానం బోయిన పెంచలయ్య, గౌసియా, తెలుగుదేశం అభిమానులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలో ఉన్న అంగన్‌వాడీ-2 కేంద్రాన్ని సిడిపిఒ సౌజన్య బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి పిల్లల హాజరు పట్టికను అంగన్‌వాడీ కేంద్రంలోని స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కోటేశ్వరీ, అంగన్‌వాడీ నిర్మల, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాదుస్తులు బహూకరణ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని ఎంవిఆర్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులకు ఇనమాడుగు వాసులు యారటపల్లి రవీంద్ర రెడ్డి రూ.25వేల విలువగల క్రీడా దుస్తులను 50మంది క్రీడాకారులకు బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచి పాటశాల మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం పాటశాల ప్రధానోపాధ్యయులు నాగేశ్వరావు దాతను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ముజీర్, పాటశాల సహాయకులు షమినా పర్వీన్, శ్రీనివాసులు రెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

జనసైనికులపై దాడి అమానుషం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : జనసైనికులపై దాడి జరగడం అమానుషమని జనసెన సీనియర్ నాయకులు శ్రీపతి రాము పేర్కొన్నారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామంలో జనసైనికులపై వైసిపి నాయకులు దాడి చేయడాన్ని ఆయన ఖండించారు. ఇప్పటికి గాయాలపాలైన సదరు జనసైనికుడు ఐసియులో ఉండడం చాలా బాధాకరమన్నారు. కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు శంకర్, ఇండ్ల శ్రీనివాసులు, ముజీబ్, నవీన్, హరి, తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రులకు రామిరెడ్డి పరామర్శ



పిల్లలను పరామర్శిస్తున్న ఆర్‌ఎస్‌ఆర్ స్కూల్ కరస్పాండెంట్ రామిరెడ్డి

ప్రజాశక్తి-కావలి

మంగళవారం ఉదయం ఆర్‌ఎస్‌ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ బస్సు రోడ్డు ప్రమాదానికి గురై నందున గాయపడి హాస్పిటల్ నందు చికిత్స పొంది ఇంటి వద్ద ఉన్న విద్యార్థులను వారి ఇళ్లకు వెళ్లి, కావలి మాజీ ఎంఎల్‌సి, ఆర్‌ఎస్‌ఆర్ ఇంటర్‌నేషనల్ స్కూల్ కరస్పాం డెంట్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పుల్లారెడ్డి నగర్ వద్ద నుండి ఉదయం స్కూల్ పిల్లలను ఎక్కించుకొని టోల్ ప్లాజా దాటి స్కూల్ లోపలికి వెళ్లేందుకు మలుపు తీసుకొని ఆగివున్న బస్సును వెనుక నుంచి లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి స్కూల్ బస్సును ఢీకొనడం బాధాకరమన్నారు. తమ స్కూల్ ప్రిన్సిపాల్ కూడా ఎప్పటికప్పుడు స్కూల్ బస్సుల కండిషన్లను చెక్ చేసుకుంటూ, డ్రైవర్స్‌కు కూడా డ్రైవింగ్ విషయంలో తగు సూచనలు ఇస్తూ చాలా జాగ్రత్తగా ఉంటారని తెలిపారు. అయినా కూడా ఇటువంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరం, బాధాకరమని వారు తెలిపారు. సంఘటన జరిగిన ప్రదేశం, మా స్కూల్ దగ్గరగా ఉండడం వల్ల స్కూల్ సిబ్బంది, రోడ్డు మీద ప్రయాణిస్తున్న వారు, టోల్‌ప్లాజా సిబ్బంది, అధికారులు అందరూ వెంటనే స్పందించి గాయపడిన విద్యార్థులను హుటాహుటిన హాస్పిటల్స్‌లో చేర్పించినట్లు తెలిపారు. వారికి అవసరమైన వైద్య సదుపాయం అందించడం జరిగిందన్నారు. ఇది చాలా అభినందనీయమన్నారు. పిల్లలందరూ సురక్షితంగా ఉన్నారని వారి తల్లిదండ్రులతో కూడా మాట్లాడడం జరిగిందని తెలిపారు. ఒక విద్యార్థికి మాత్రం చేయికి దెబ్బ తగిలి కొద్దిగా ఇబ్బందికరంగా ఉన్న కారణంగా వెంటనే నెల్లూరులోని అపోలో హాస్పిటల్లో చేర్పించడం జరిగిందని, వైద్యుల సూచన మేరకు అక్కడి నుంచి చెన్నయ్‌లోని అపోలో హాస్పిటల్‌కు తరలించినట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్నామని వారి వైద్యానికి అయ్యే ఖర్చు మొత్తం స్కూల్ మేనేజ్‌మెంట్ భరిస్తుందని తెలిపారు. ఈ దుర్ఘటనలో మరణించిన బస్ క్లీనర్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారికి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. ఈ సంఘటన జరిగిందని తెలిసిన వెంటనే స్పందించిన కావలి ఎంఎల్‌ఎకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

భోలేబాబాను అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-కావలి : మూఢ విశ్వాసాలను పెంచి పోషిస్తూ సత్సంగ్ నిర్వహించి, తద్వారా తొక్కిసలాటలో 116మంది మృతికి కారకుడైన భోలేబాబాను తక్షణం అరెస్టు చేయాలని మహిళా సామాజిక కార్యకర్త చాకలికొండ శారద ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉత్తరప్రదేశ్, హత్రాస్ జిల్లా ఫుల్‌రాయ్ గ్రామంలో దొంగబాబాగా అవతార మెత్తిన మాజీ పోలీస్ ఆఫీసర్, సొరజ్‌కుమార్ వివిధ రాష్ట్రాల్లో లక్షల సంఖ్యలో భక్తులను సంపాదించి, తనకు దేవుడితో ప్రత్యక్ష సంబంధం ఉందని నమ్మిస్తూ, వివిధ జబ్బులు, పేదరికం, వివిధ వ్యక్తిగత వృత్తిగత, కుటుంబ సమస్యలను దేవుడితో మాట్లాడి పరిష్కరిస్తానని భారీ ప్రచారం పొందాడన్నారు. దానికోసం సత్సంగ్‌లు నిర్వహించడం భోలేబాబాకు పరిపాటి అన్నారు. మూఢవిశ్వాసాలు మెండుగా ఉండే భక్తులు బోలో బాబా సత్సంగ్‌లకు వెళ్తున్న క్రమంలో మంగళ వారం, జూలై 2వ తేదీ సత్సంగ్‌కు లెక్కలు మించి వచ్చిచేరిన భక్తులు, సత్సంగ్ ముగిశాక భోలేబాబా నడచి వెళ్లిన దారిలో ఆయన పాదాలు తాకిన నేలపై మట్టి తీసుకోడానికి పోటీలు పడి, తీవ్ర తొక్కిసలాట జరిగి ఇప్పటికి అందిన సమాచారం ప్రకారం 116మంది చనిపోగా వారిలో 108 మంది మహిళలు, 8 మంది పసిపిల్లలు ఉన్నారన్నారని, ఇది తీవ్ర విచారకరమన్నారు. దేశంలో మూఢ విశ్వాసాలు ముదిరిపోయాయనే దానికి నిదర్శనమన్నారు. దేవుడు పంపిన ప్రతినిధిని అని చెప్పుకునే ప్రధాని అయిన దేశంలో, యోగీశ్వరుడే ముఖ్య మంత్రి అయిన ఉత్తరప్రదేశ్‌లో బుల్‌డోజర్ సంస్కృతితోపాటు, నిరుపేదరికం, నిరక్షరాస్యత, వివిధ జబ్బులతో బాధపడే జనాలకు సరైన ఉచిత, చౌకైన వైద్యం అందుబాటులో లేక పోవడం వల్ల పేదలు భోలేబాబా వంటి దొంగ బాబాల ప్రవచనాల తోనే తమకష్టాలు పోతాయనే మూఢత్వంతో దేశవ్యాప్తంగా పెరిగిపోతాయన్నారు, భోలేబాబా వంటి దొంగ సన్యాసుల ఆశ్రయం స్వస్వాగనేది అక్షరసత్యమన్నారు. జనవిజ్ఞాన వేదిక వంటి శాస్త్రీయ సంస్థల తమవంతు ఎంతో కృషి చేస్తున్నా, ఈ ఆధునిక యుగంలో, కార్పొరేట్ శకంలో హత్రాస్‌లో జరిగిన దుర్ఘటన తీవ్ర శోచనీయమన్నారు. సత్సంగ్‌కు అనుమతులిచ్చిన అధికారులను మాత్రమే గాక, అసలు ఈ మృత్యుకేళికి మూల కారకుడు, దొంగ సన్యాసి బోలోబాబాను తక్షణం అరెస్టు చేసి కఠినంగా శిక్షించి, ఇలాంటి దారుణాలు మళ్లీ ఎక్కడా పున రావృతం కాకుండాజాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఎన్‌సిసి ఆఫీసర్ కొండారెడ్డికి సన్మానం

ప్రజాశకి-కావలి



బుధవారం వెంగళరావు నగర్‌లోని శ్రీ పొట్టిశ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్ తిప్పిరెడ్డి కొండారెడ్డిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో రెండు నెలలు కఠోర శిక్షణను పూర్తి చేసుకొని, జూన్‌లో వాకాడు మండలంలోని విద్యానగర్ ఎన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఎన్‌సిసి 4వ వార్షిక శిక్షణా శిబిరంలో 10(ఎ) నావల్ యూనిట్, నెల్లూరు కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొదంగవే చేతుల మీదుగా థర్డ్ ఆఫీసర్ ర్యాంక్‌ను పొందడం పాఠశాల తరపున చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పద్దెనిమిదవ వార్డు టిడిపి ఇన్‌ఛార్జి శానం హరి మాట్లాడుతూ పాఠశాలలో ఎన్‌సిసి ఉండటం విద్యార్థులకు చాలా ఉపయోగం అని,తన ద్వారా ఏదైనా అవసరం ఐతే సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని భరోసానిచ్చారు. ఎన్‌సిసి ఆఫీసర్ మాట్లాడుతూ ఈ సన్మానం తన బాధ్యతను పెంచిందని, కేడెట్స్‌ను మంచి క్రమశిక్షణతో తీర్చిదిద్ది దేశానికి ఉపయోగపడే బాధ్యత ఉన్న పౌరులుగా తయారు చేసే ప్రయత్నం చేస్తానన్నారు. ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎన్‌సిసి ఆఫీసర్ సేవలను శ్లాఘించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.శార్వాణి, కె.ఎస్.అంజాద్ అలీ, ఐ.శ్రీని వాసులు, బి.సుమన, ఎ.వి.సుబ్బయ్య, కె.ఏసురత్నం, ఐ.వి.ఫణి, శ్రీ పొట్టి శ్రీరాములు పురపాలక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్.మహబూబ్ మస్తాన్, రమాదేవి, ఎ.అరుణ, హేమలత, షేక్.షఫియ, మృదుల, అనురాధ, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. తొలుత వార్డ్ ఇన్ చార్జ్ అయిన శానం హరిని ప్రాథమిక/ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్స్ పంచి పెట్టారు.

'ఆర్‌ఎస్‌ఆర్' యాజమాన్యాన్ని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-కావలి

ఫిట్‌నెస్ లేని బస్సులను ఏర్పాటు చేసి, స్కూల్ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడిన ఆర్‌ఎస్‌ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యాన్ని తక్షణమే అరెస్టు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బ్రహ్మానందం, కమల, కిరణ్ కుమార్, సవీంద్ర యాదవ్, పరుసు వెంకటేశ్వర్లు, కోడురు మురళి, వాయిగండ్ల సుధీర్, శ్రీనువాసులు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి

ప్రజాశక్తి-ఉదయగిరి



వివరాలను తెలుసుకుంటున్న ఎంఇఒ-1 మస్తాన్‌వలీ

విద్యార్థుల నమోదు హాజరు శాతాన్ని పెంచాలని ఎంఇఒ-1 షేక్.మస్తాన్‌వలీ పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అప్పసముద్రం మెయిన్, అంగన్‌వాడీ కేంద్రం అప్పసముద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చవటపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అప్పసముద్రం పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల పఠన అభ్యసన సామర్థ్య నైపుణ్యాలను పరిశీలిస్తూ విద్యార్థులకు తెలిసిన విషయాల నుండి తెలియని విషయాలకు సులభరీతిలో బోధన చేయాలని, విద్యార్థుల నమోదు హాజరు శాతం పెంచే విధంగా కృషి చేయాలని తెలిపారు. స్కూల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్‌మెంట్ పనులను పరిశీలిస్తూ నిధులు ఉన్న పాఠశాలలలో త్వరితగతిన పనులు పూర్తిచేయాలని, ఆర్‌ఒ ప్లాంట్ ప్రతిరోజు వినియోగంలో ఉండేట్టు చూడాలని మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలిస్తూ ప్రతిరోజు మెనూ ప్రకారం రుచికరంగా వంట తయారు చేయాలని, విద్యాప్రవేశ్ తరగతి విద్యార్థుల కోసం 90 రోజుల కార్యక్రమం, నేను బడికి పోతా 6-14 సంవత్సరాల విద్యార్థుల నమోదు విద్యా ప్రవేశం కార్యక్రమాలపై దృష్టిపెట్టి విజయవంతం చేయాలని కోరారు.

ఎంఎల్‌ఎ 'కాకర్ల' తనిఖీలు

ప్రజాశక్తి-కలిగిరి



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్

మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ప్రజాపరిషత్ కార్యాలయం సచివాలయంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి అస్తవ్యస్తంగా ఉన్న రికార్డుల గురించి అడిగి తెలుసుకున్నారు. విలువైన రికార్డులు చల్లా చెదురుగా పడి ఉండడంపై ఒకింత అసహనం వ్యక్తం చేశారు. క్రమపద్ధతిగా అమర్చుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రజా పరిషత్ కార్యాలయానికి వెళ్లిన ఎంఎల్‌ఎ విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎపిఒపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం సచివాలయాన్ని తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని తెలిపారు. ఆకస్మితిక తనిఖీలు నిర్వహించడంతో అధికారులలో కలకలం మొదలైంది. ఎంఎల్‌ఎవెంట మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, జనరల్ సెక్రెటరీ కాకు మహేష్, సర్పంచి వెంగప నాయుడు, డబ్బుగుంట మాలకొండయ్య, స్వర్ణ కొండయ్య, పోకల కొండారెడ్డి, జిర్ర అంకిరెడ్డి, పాముల వరప్రసాద్, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



ఆత్మకూరు ఇన్‌ఛార్జి ఎంఇఒగా జ్యోతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు ఇన్‌ఛార్జి ఎంఇఒగా ఎఎస్‌పేట ఎంఇఒ జ్యోతి బుధవారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన ఆమెకు స్థానిక ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉపాధ్యాయులు ఆఫీస్ కార్యాలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక ఎపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం మండల నాయకులు అభినందనలు తెలియజేశారు. మండలంలో పాఠ్య పుస్తకాలను పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని ఆమెను కోరారు. ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలకు వర్క్ అడ్జస్ట్‌మెంట్ చేయాలన్నారు. ఉపాధ్యాయుల సర్వీసు రిజిస్టర్లు అప్డేట్ చేయించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటేశ్వర్లు రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు నరేంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి శివరామిరెడ్డి, జిల్లా బాధ్యులు సుబ్బారెడ్డి ,మల్లికార్జున, వెంగయ్య, శివరామిరెడ్డి, రామసుబ్బారెడ్డి, సురేష్, జయరామిరెడ్డి, కొండారెడ్డి, పెంచలయ్య, రమేష్, దయాకర్, గోవర్ధన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, నాగేంద్ర, శ్రీనివాసరెడ్డి, అయ్యన్న,మహిళ నాయకులు రంగమ్మ, కళావతి, హరిత, శ్రీలత, కామేశ్వరి, కల్పన, సీతాదేవి, నమ్రత, తదితరులు పాల్గొన్నారు.

'కేత' ఉత్తరక్రియలు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండల కేంద్రంలో బుధవారం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కేత శ్రీనివాసులురెడ్డి తండ్రి కేత రమణారెడ్డి ఉత్తర క్రియలకు రాజకీయ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేత రమణారెడ్డి చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాతపాటి మధుసూదన్ రెడ్డి, చల్లా శివారెడ్డి, శాఖమూరి సుబ్బారావు, ఓబుల్ రెడ్డి, సాంబయ్య నాయుడు, మన్యం రవికుమార్ రెడ్డి, రాపూరు జనార్ధన్ రెడ్డి, కమ్మ ప్రభాకర్‌నాయుడు, బట్రెడ్డి జగన్మోహన్ రెడ్డి, చల్లా లోకనాథ్‌రెడ్డి, నీలం అంజయ్య, ఉపాధ్యాయులు మెట్టుకూరు సుబ్బారెడ్డి, పోలంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, చెన్నూరు శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వేటకెళ్లి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలం లోని గంగపట్నం చెరువులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు వాగులో ఇరుక్కుని బొప్పిడి సూలామయ్య (50) అనే వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. నీళ్లలో ఉన్న మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతి చెందిన వ్యక్తి గంగపట్నం గ్రామానికి చెందిన జాలరి సులామయ్యగా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్ఐ వీరేంద్ర తెలిపారు.

జాబ్‌ఫెయిర్‌లో 87మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-కావలి



ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులతో యాజమాన్యం

కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో బుధవారం మెగా జాబ్‌ఫెయిర్‌లో వి జి ఎం, పేస్ సెట్టర్స్, అల్సెట్, ఆల్ట్రుస్ట్, కాల్మన్ కంపెనీలు పాల్గొన్నాయి. ఈ మెగా జాబ్ ఫెయిర్‌లో వివిధ కళాశాలకు సంబంధించిన డిగ్రీ, బీటెక్, డిప్లమో, ఐ.టి.ఐ పూర్తిచేసిన దాదాపు 263మంది నిరుద్యోగులు పాల్గొన్నారు. వీరిలో ఉద్యోగాలకు ఎన్నికైన 87మందికి నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో అభినందన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి.జానకిరామ్ మాట్లాడుతూ తమ కళాశాలలో చేరిన విద్యార్థులకు ఉన్నతమైన విద్యతోపాటు కళాశాల విద్యార్థులకు, బయట వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించడం బాధ్యతగా భావించి నిర్వహించడం తమకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ వెంకయ్య, డైరెక్టర్ మధుసూదన్‌రావు మాట్లాడుతూ గతంలో కూడా ఎన్నో ఉద్యోగ అవకాశాలు కల్పించామని, మున్ముందు ఇలాంటి ఉద్యోగ అవకాశాలు మరిన్ని ఉంటాయని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ ప్రిన్సిపల్ పి.వి.రావు మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం తమవంతు బాధ్యతగా చేయడం తమకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్లేసెమెంట్ ఆఫీసర్ ఎ.మహేష్ ఉద్యోగాలు పొందిన వారిని అభినందించారు. కార్యక్రమంలో నియామక పత్రాలు పొందినవారిని కళాశాల నాక్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవికాంత్, ఫిజికల్ డైరెక్టర్ తిరుపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి.సాయితేజ, కంప్యూటర్ లెక్చరర్ కబీర్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని అభినందించారు.

దుప్పట్లు, పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట

బిఎంఆర్, యువసేన అధ్యక్షుడు షమీవుల్లా ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు పుట్టినరోజు సందర్భంగా కొండ బిట్రగుంటలోని బండ కాలనీలో పేదలకు బుధవారం దుప్పట్లు పండ్లు, రొట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా బిఎంఆర్ యువసేన అధ్యక్షులు షమీవుల్లా మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు పుట్టినరోజు సందర్భంగా కొండ బిట్రగుంట బండకాలనీలో నివాసం ఉంటున్న సభ్యులకు దుప్పట్లు పండ్లు రొట్టెలు పంపిణీ చేసినట్లు, బిఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి అప్పటినుండి ఎన్నో లక్షలమంది జీవితాల్లో కంటి వెలుగులు ప్రసాదించి ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారన్నారు. షమీవుల్లా మిత్ర బృందం ఎస్‌కె ఖలీల్ బాషా, డబ్బిరు శ్రీధర్ రావు, షాకీర్, సుజిత్ ముతహర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆదర్శంగా 'అప్పసముద్రం' పాఠశాల

- ఉపాధ్యాయుల సేవలే ఆదర్శం
- 100శాతం ఉత్తీర్ణత, వారి ప్రత్యేకతలు

ప్రజాశక్తి-ఉదయగిరి



మండ్ల నాగేశ్వరరావును సన్మానిస్తున్న హెచ్‌ఎం విజయ్‌కుమార్, ఉపాధ్యాయ బృందం




స్టడీ అవర్‌లో అల్పహారం అందజేస్తున్న ఉపాధ్యాయుడు మండ్ల నాగేశ్వరరావు

జిల్లాలోని అప్పసముద్ర గ్రామ పంచాయతీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయుల ఉచిత ఆర్థిక సేవలు తోపాటు సులభతర విద్యాబోధన చేయడంతో 100శాతం ఉత్తీర్ణత కావడంతో ఆ పాఠశాలతో పాటు ఉపాధ్యాయులు కూడా ఆదర్శంగా నిలుస్తున్నారు. మండ్ల నాగేశ్వరరావు, జీవశాస్త్ర ఉపాధ్యాయుడు తన సొంత నిధులతో విద్యార్థులు భోజనం కింద కూర్చొని, నిలుచొని అసౌకర్యాలకు గురవడం చూడలేక భోజనం చేసేందుకు భోజనశాలను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా పాఠశాల తాగునీటి సౌకర్యార్థం మోటర్‌ను ఉచితంగా అందజేశారు. విద్యార్థులే కాకుండా తోటి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు చూడలేక వెంటనే ఆ సమస్యకు నూతన బయోమెట్రిక్ యంత్రాన్ని పాఠశాలకు అందజేశారు. ఇతను ఉపాధ్యాయుల వృత్తి నుండి యుటిఎఫ్ యూనియన్‌లో సభ్యుడిగా, యూనియన్ నాయకునిగా బాధ్యతలు చేపట్టారు. దుత్తలూరు మండలంలో 10 సంవత్సరాలు రెండుసార్లుగా రెడ్లదిన్నె గ్రామంలో నాలుగు సంవత్సరాలు నర్రవాడ తెడ్డుపాడు గ్రామంలో ఉదయగిరి సూర్య హైస్కూల్ 8 సంవత్సరాలు ఐదు సంవత్సరాలు ముత్తుకూరు, కృష్ణపట్నం, అనంతరం అప్పసముద్రంలో పదవి విరమణ పొందారు. ఆయనకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఉత్తమ మండల ఉపాధ్యాయుడిగా అవార్డు వచ్చింది. అలాంటి విద్యా గురు జిల్లాలోని తన పాఠశాల మొదటి స్థానంలో నిలిచేందుకు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను తన సొంత నిధులతో ఉచితంగా అందజేశారు.

జిల్లా ఫస్ట్ నిలిచేందుకు ఉపాధ్యాయులు కృషి

ప్రధానోపాధ్యాయులు తుర్లపాటి విజయ కుమార్ సూచనలతో 100శాతం పదవ తరగతి విద్యార్థులు విజయం సాధించి జిల్లాలో నెంబర్ వన్ స్థానాన్ని దక్కించుకునేందుకు ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్ మండ్ల నాగేశ్వరరావు, కృష్ణయ్య, మాల కొండయ్య ప్రత్యేక క్లాసులు వేసవిలో నిర్వహించారు. 60 రోజులు పాటు స్టడీ నిర్వహణకు కృషి చేసి 100శాతం ఉత్తీర్ణతతో ఈ ఏడాది 2024లో పాఠశాల నిలిచింది. 2023-24 పదవ తరగతిలో 19 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 13మంది రెగ్యులర్‌గా విజయం సాధించారని మరో ఆరుగురిలో ఒకరు అనారోగ్యంతో పరీక్షకు హాజరు కాలేదని, మిగతా ఐదుగురు 2023-24 బ్యాచ్ వారు, ముగ్గురు విద్యార్థులు 2022-23 బ్యాచ్ వారు, 2024 సప్లమెంటరీలో విజయం సాధించారన్నారు.



సొంత నిధులతో 'మండ్ల' ఏర్పాటు చేసి భోజనశాల

మండ్ల నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు

విద్యా గురువులు తండ్రి కన్న మిన్న అని పెద్దలు చెప్పినట్లుగా వారిని చక్కటి మార్గంలో నడిపించడానికి, వారు ఎందులో తగ్గకుండా వారి విద్యను పూర్తి చేసుకోవాలనే ఉద్దేశంతో వారు విద్యపై ఎటువంటి సమస్యలు ఎదుర్కోకుండా వారిని ఆర్థికంగా ఆదుకున్నట్లు తెలిపారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయుల కొరత శాపంగా మారబోతుందని ఇప్పటికే ఇద్దరు లెక్కల ఉపాధ్యాయులు కొరత, ఆంగ్ల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు కొరత ఉందని, అయినా తోటి ఉపాధ్యాయుల కృషితో ప్రత్యేక క్లాసులు తీసుకొని 100శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. జూన్ 30న పదవి విరమణ చేసిన తనతో జీవశాస్త్ర ఉపాధ్యాయులు కొరత కూడా తోడవనుందని, ఈ ఏడాదికైనా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని ఉపాధ్యాయుల కొరతను తీర్చి జిల్లాలో మొదటి స్థానంలో అప్పసముద్రం ప్రభుత్వ పాఠశాల నిలిచేందుకు సహకరించాలన్నారు.

ప్రయివేట్ పాఠశాలల్లో తనిఖీలు

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని శాంతినికేతన్, వికాస్ పాఠశాలను ఎంఇఒ-2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో బోధించే క్వాలిఫై టీచర్లు వివరాలను పాఠశాల యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఎల్‌కెజి నుంచి పదవ తరగతి వరకు ఫీజు వివరాలను బోర్డులో ప్రచురించాలని యాజమాన్యానికి సూచించారు. కార్యక్రమంలో శాంతినికేతన్, వికాస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.